**యదార్థకథ**

# నిరపరాధి ఉరితప్పించిన అపరాధి

• యర్నాగుల సుధాకరరావు •

## 1965 సెప్టెంబర్ 5వ తేదీ.

## పర్వీన్ అనే అందమైన కాలేజీ విద్యార్థినిని ఆమెతో బాటు ఆమె తల్లిని, తండ్రిని తుపాకితో పిట్టలు కాల్చినట్లు కాల్చి మరీ చంపేశాడు

భగ్న ప్రేమికుడు అయిన ఆలీఖాన్ నడిరోడ్డు మీద, పట్టపగలు జనాల మధ్య జరిగిందా మానవహోమం.

అక్కడ ఆలీఖాన్‌ను కొందరు పట్టుకో ప్రయత్నించారు. కానీ ఎవరికి దొరక్కుండా పారిపోయాడు. షాపింగ్‌కు వచ్చిన ముగ్గురూ నెత్తురు మడుగుల్లో మిగిలారు. ఈ వార్త కరాచీలో తీవ్ర సంచలనం కల్గింది. ఎక్కడ విన్నా ఏ ఇద్దరు మాట్లాడుకున్నా ఇదే టాపిక్. చిలువలు పలవలు చేసుకుని మరీ మాట్లాడుకుంటున్నారు.

ఆలీఖాన్ ఎవరైంది, ఎక్కడుంటున్నది క్షణాల్లో పోలీసులు తెలుసుకున్నారు. వెంటనే అదుపులో తీసుకోవడానికి అతని నివాసంపై మెరుపులా దాడి చేసారు. ఉన్న ఒక్కగానొక్క తల్లి విషయం విని గుండెలు బాదుకుని ఏడ్చింది. పాకిస్తాన్‌లో ఒక హత్య చేసి బ్రతకడం చాలా కష్టం. పైగా మూడు హత్యలు చేసాక ఉరి లేదా తుపాకీతో కాల్చి చంపేస్తారు. తన కొడుకు మృత్యువు ఒడిలోకి వెళ్ళి పోవల్సిందేనని లబో దిబోమని ఏడ్చింది.

పోలీసులు ఆమెను ఠాణాకు తీసుకుపోయారు. మరనటి దినం పత్రికల్లో ప్రకటన ఇచ్చారు. "ఆలీఖాన్ లొంగిపో... లేకుంటే నీ. తల్లిని విడిచి పెట్టం" అని తొలి హెచ్చరిక చేసారు.

ఆలీఖాన్ కరాచీలో ఒక హోటల్‌లో బస చేసాడు. ఏదో ఆవేశంలో హత్యలు చేస్తాడు. తీరా ఇప్పుడు నిలువెల్లా కంపరంతో వణికి పోతున్నాడు. ఒకవైపు న్యాయస్థానం, మరోవైపు ఉరి కంబం కనిపిస్తున్నాయి. రెండు రాత్రులు నిద్ర కూడా పట్టలేదు. ఆకలి లేదు. అయినా ఏదో ఒకటి కొరుకుడు పడ్తున్నాడు. బాగా నీరసించి పోయాడు.

మూడో దినం పోలీసులకు ఫోన్‌లో ఆలీఖాన్ దొరికాడు. "నా తల్లి అమాయకురాలు వదిలేయండి. నేను లొంగిపోతాను" అని ప్రాధేయపడ్డాడు.

"ఆలీఖాన్ ఠాణాకు వచ్చి లొంగిపో... నీకు దుర్వార్త. మీ అమ్మ నీ మీద బెంగ పెట్టుకుని రాత్రి చనిపోయింది. శవాన్ని ఉదయాన్నే ఖననం చేసాం" అని పోలీసులు చెప్పడంతో ఆలీఖాన్ గుండెలు పగిలేలా రోధించాడు. "మీరు కొట్టి చంపేసారు. లేకుంటే నా తల్లి చావదు. ఏ అనారోగ్యం లేదు" అని రిసీవర్ పెట్టేసాడు.

ఆ తరువాత కొద్ది సేపటికి పోలీసులకు నాల్గంతస్థుల భవంతిపై నుండి ఎవరో యువకుడు కావాలని దుమికి ఆత్మహత్య చేసుకున్నాడు అని రిపోర్టు అందగానే ఆ శవాన్ని రిసీవ్ చేసుకోడానికి హుటాహుటిన వెళ్ళారు. తీరా వెళ్తే, రక్తపు మడుగులో వున్న ఆ యువకుడ్ని అక్కడ వారంతా ఆలీఖాన్‌గా గుర్తుపట్టారు. అతని ఫోటో పత్రికల్లో ప్రముఖంగా ప్రచురింపబడింది. అతనికి ప్రాణాలు పోలేదు. అంబులెన్స్‌లో హాస్పిటల్‌కు తీసుకు వెళ్లారు పోలీసులు.

హాస్పిటల్‌లో ఆలీఖాన్‌ను చూసాక డాక్టర్స్ పెదవులు విరిచారు. బాగా దెబ్బలు తిన్నాడు. పైగా, ఏ ఒక్క శాతం బ్రతికే అవకాశం లేదన్నారు. తొలి మెడికల్ రిపోర్టు తయారు చేసారు. అందులో ఆలీఖాన్ తల బాగా చిదిగింది. నుదురు చిట్లింది. కుడికాలు ఎముక మూడు చోట్ల విరిగిపోయింది. ఎడమ చెయ్యి బాగా నలిగిపోయింది. నలభై ఎనిమిది కుట్లు వేయబడ్డాయి. శ్వాస ఆడ్తోంది. స్పృహలేదు.

సెప్టెంబర్ 9వ తేదీన ఆలీఖాన్ ఆత్మహత్యా ప్రయత్నం గూర్చి పాకిస్తాన్ పత్రికలు ప్రముఖంగా రాసాయి. కరాచీ ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఇస్లామాబాద్ అనుపత్రికి తొలగించినట్లు కూడా రాసాయి.

★ ★ ★ ★

1966 ఫిబ్రవరి 16వ తేది ఆలీఖాన్‌కు


●●●

**ఆలీఖాన్ ఎవరైంది, ఎక్కడుంటున్నది క్షణాల్లో పోలీసులు తెలుసుకొన్నారు**

●●●

# హాస్పిటల్లో ఆలీఖాన్‌ను చూశాక డాక్టర్లు పెదవులు విరిచారు

స్పృహా వచ్చింది. ఎవరిని గుర్తుంచుకునే స్థితి లేదు. అతని శరీరంపై గాయాలు మాని పోయాయి. బాగా నీరసించిపోయాడు. అతని మెదడు బాగా దెబ్బ తిన్నదనే డాక్టర్స్ భావించి వారి శ్రమనంతా ధారపోస్తూ వైద్యం చేస్తున్నారు. అయితే అప్పుడప్పుడు వినుగు కనపరుస్తూ "వీడ్ని బ్రతికించినా లాభం ఏమిటి న్యాయస్థానం వీడ్ని నరహంతకుడుగా గుర్తించి ఉరి తీస్తుంది అని ఒక్కోసారి వైద్యం చేయడంలో ఆసక్తి కనబరచడం మానుకోవడం వలన ఆలీఖాన్ పరిస్థితి ఒక్కోవారం ఒక్కో విధంగా ఉండసాగింది.



ఎప్పటికప్పుడు ఆలీఖాన్ పరిస్థితి పోలీసు అధికార్లు సేకరిస్తూ సంవత్సరం గడిపేసారు. ఆపైన ఇరువైపులా ఆసక్తి సన్నగిల్లింది. ఆలీఖాన్ 1967 డిశంబర్ నాటికి ఒక్కింత తిరగ గలుగుతున్నాడు. అయితే అప్పటికి ఆ ఆసుపత్రిలో డాక్టర్లు, ఎటెండర్లు చాలామంది బదిలీల మీద వెళ్ళిపోయారు. ఆపైన1968 జనవరి 1వ తేదీన ఏర్పడిన ఒక అగ్ని ప్రమాదంలో రెండొందలకు పైగా అగ్ని బాధితులు ఆ ఆసుపత్రికి రావడంతో దీర్ఘకాలంగా ఉన్న రోగుల్లో చక్కబడిన వారిని వెంటనే డిశ్చార్చి చేసేసారు. వారిలో ఆలీఖాన్ కూడా వున్నాడు.

ఆలీఖాన్ కరాచీ చేరుకున్నాడు. గతంలో ఉన్న చురుకుదనం మందగించింది. ఎవరూ పోల్చని విధంగా శరీరమంతటా పెద్ద గాయపు మచ్చలతో కుంటి నడకతో కురూపిలా మారాడు. తను నివాసముంటున్న అప్పటి ఇంటికి వెళ్లాడు. తాళాలు వేసుంది. ఈలోగా హోరుమంటూ వర్షం ఉధృతంగా పడ సాగింది. ఇక లాభం లేదనుకుని తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించాడు.

తల్లి గుర్తుకు వచ్చి విలవిలలాడాడు.

తన వస్తువులు, చదువుకున్న సర్టిఫికెట్లు తీసుకుని ఆ రాత్రే బయల్దేరాడు.

కరాచీలో ఒక కార్నర్‌లో గల కాన్వెంట్‌కు వెళ్లి తను పిల్లలకు పాఠాలు చెప్పగల శక్తి ఉన్నవాడినని మరే ఇతర పని చేయలేనని చెప్పి కాన్వెంట్‌లో అధ్యాపకుడుగా నిర్వాహకుల

దయతో చేరాడు. ఆలీఖాన్ అసలు పేరు మీద అతని సర్టిఫికెట్లున్నాయి. షాబుద్దీన్ అతని పేరు. ఆ పేరుతో కాన్వెంట్‌లో అందరు పిలుచుకోసాగారు.

★ ★ ★ ★

1975 జనవరి 31వ తేదీన ఆలీఖాన్ దినపత్రిక చదువుతూ ఉలిక్కిపడ్డాడు. ఒక వార్త పదే పదే చదివాడు. ఒక్కసారి కళ్లల్లో నీళ్లు సుడులు తిరిగాయి.

పదేళ్ల క్రితం కరాచీలో జరిగిన మూడు హత్యల నిందితుడు ఆలీఖాన్ ఆత్మహత్యా ప్రయత్నం చేసుకుని కొన ఊపిరితో బ్రతికి మూడేళ్ళు వైద్యులను నమ్మించి ఆసుపత్రి నుంచి తెలివిగా తప్పుకుని పారిపోయాడు. నాటి నుంచి నేటి వరకు పోలీసుల వలలకు దొరక్కుండా తప్పించుకు తిరిగి చివరికి ఒక మారుమూల గ్రామంలో 1975 జనవరి 12వ తేదీన పోలీసుల వలలో చిక్కుకున్నాడు. నాటి హత్యలు ఎంతో సంచలనం సృష్టించాయి. నేరస్థుణ్ని కోర్టులో నిలుపగా హత్య, ఎస్కేపింగ్, ఆత్మహత్య యత్నాలపై విచారణ జరిపి మరణదండన విధించడమైనది. ఈ శిక్ష ఫిబ్రవరి 6వ తేదీన అమలు జరుగనున్నట్లు ఆ పత్రికలో రాయబడింది.

పాకిస్తాన్‌లో న్యాయస్థానం ఏకబిగినా విచారణ జరిపే పద్ధతిని ఎక్కువగా మానవ హోమం తలపెట్టే వారిపై జరుపుతుంది. ఆ వార్త చదివాక ఆలీఖాన్ చాలా బాధపడ్డాడు. అసలైన హంతకుణ్ని అయిన నేను అజ్ఞాతంగా ఉన్నందున పాపం ఒక నిరపరాధి అపరాధిగా మారి మరణదండనకు గురవుతున్నాడు. ఇది అన్యాయం అని మనస్సులో దృఢంగా నిశ్చయించుకుని తను లొంగిపోయేందుకు సిద్ధపడ్డాడు.

ఆ మరునటి రోజు కరాచీ న్యాయస్థానంలోకి అడుగెట్టాడు.

కుంటి నడకతో, బాగా దెబ్బలు తిన్న ముఖంతో చేతులు జోడించి ఆలీఖాన్ మొత్తం కథనం విన్నవించాడు. జడ్జి, లాయర్లు ఆశ్చర్యపోయారు.

"షాబుద్దీన్ అనే పేరుగల నాకు ఇంట్లో ఆలీఖాన్ అని పిలుచుకునేవారు. నాకు పర్వీన్ అనే అమ్మాయితో ప్రేమ సంబంధం ఏర్పడి చివరకు ఆమే లేనిదే బ్రతకలేను అనే పరిస్థితి ఏర్పడింది. ఆమె నేను శారీరకంగా కూడా ఒక్కటైయ్యాం. ఆ తరువాత ఎందుకో నా పట్ల నిరాశక్తత కనపరిచి నన్ను కాదంది. వేరే ఎవరినో పెళ్లి చేసుకోనే ప్రయత్నంలో పడింది. అంతే నాలో ప్రేమకు బదులు కసి, కక్ష పెరిగాయి.1965 సెప్టెంబర్ 5వ తేదీన పర్వీన్‌ను ఆమె తల్లితండ్రులను నడిరోడ్డు మీద చంపాను. నా పేరు పోలీసులు ఆలీఖాన్‌గానే రాసుకున్నారు.

ఆత్మహత్యా ప్రయత్నంలో నాల్గంతస్థుల భవనం మీద నుంచి పడ్డాను. ఫలితంగా తీవ్రంగా గాయపడి మూడేళ్ల పాటు ఇస్లామాబాద్‌లో ఆసుపత్రిలో చికిత్స పొంది కొంత స్వస్థత చేకూరాక నాకు ఎందుకో బ్రతకాలనిపించింది. అవకాశం కోసం చూసాను. అప్పటికి ఆ ఆసుపత్రి సిబ్బంది దాదాపు బదిలీ అయ్యారు. నా మార్గం సులువైంది. ఒకసారి అగ్ని బాధితుల చావు బ్రతుకుల్లో వందలకొద్ది వచ్చారు. అప్పుడు చాలామంది రోగులు డిశ్చార్జ్ అయ్యారు. వారిలో నేను వచ్చేసాను. అప్పటి ఆసుపత్రిలో నా బెడ్ నెంబర్ 506 కాగా, నాకు ట్రీట్‌మెంట్ చేసిన డాక్టర్లు నలుగురు వారిలో ఇమాలుద్దీన్‌కు నాపై జాలి ఎక్కువగా ఉండేది" అని చెప్పాడు.

ఆలీఖాన్‌ను అదుపులోకి తీసుకుని విచారణ జరిపింది కోర్టు. నకిలి వ్యక్తిని మరణదండన నుంచి రక్షించినందుకు కోర్టు ఆలీఖాన్‌పై మరణశిక్ష విధించకుండా ఎనిమిదేళ్ళు శిక్ష విధించింది. నకిలీ వ్యక్తిని ఆలీఖాన్‌గా గుర్తింపచేసినందుకు నలుగురు పోలీసు అధికార్లను ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేసింది కోర్టు.

❀❀

## తెలుగులో 'సాజన్'



సల్మాన్‌ఖాన్, సంజయ్ దత్, మాధురీదీక్షిత్ నటించిన 'సాజన్' చిత్రం హిందీలో అఖండ విజయం సాధించింది. ఆ చిత్ర నిర్మాత సుధాకర్ బొకాడె దానిని తెలుగులోకి అనువదించాడు.


## అపూర్వ శక్తిగల ఉంగరం

మీరు ఇప్పుడు నిరాశచెందకండి. శుభముహూర్తంలో గ్రహణానుసారం తయారుచేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న స్త్రీ లేదా పురుషుని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయులు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగుజాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడినవారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకుతుంది. ప్రేతాత్మలతో మాట్లాడవచ్చు. కోర్టులో గెలిచే అవకాశం ఉంది. పరీక్షలలో ఉత్తీర్ణులవ్వచ్చును. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్టగ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడుస్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ.51/-24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరుప్రకారం అష్టధాతువులతో తయారుచేయబడుతుంది. చాందీవారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల 101/- తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పనిచేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగల్గినట్లయితే అట్టివారికి రూ. 1000/- నగదు రూపములో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి. మీకే తెలుస్తుంది.

V.P.P.ద్వారా తెప్పించుకునే చిరునామా:

DADHICHI ASHRAM (M)
P.O. MAIRA BARATH (GAYA)